**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 17.03.2024** **సమయం: 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.లోక్ సభ ఎన్నికలకు, నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు షెడ్యూలు ప్రకటించడంతో ఎన్నికల సంఘం నియమావళి అమలుపై దృష్టి పెట్టింది.**

**2.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్పారు.**

**3. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న కేంద్ర ప్రభుత్వ పాలనకు ప్రజలనుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.**

**4.తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు రేపు ప్రారంభమవుతున్నాయి.**

-------

**Code of Conduct**

-లోక్ సభ ఎన్నికలకు, 4 రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు షెడ్యూలు ప్రకటించిన దరిమిలా ఎన్నికల సంఘం ఎన్నికల నియమావళి అమలుపై దృష్టి పెట్టింది. 24 గంటల్లోగా ప్రభుత్వ భవనాల గోడల మీద రాతలు, అంటించిన పోస్టర్లు, ఇతర కాగితాలను తుడిచి వేయాలని లేదా తొలగించాలని ఎన్నికల సంఘం రాష్ట్రాల ఎన్నికల అధికారులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, క్యాబినెట్ కార్యదర్శులకు

లేఖలు రాసింది. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర స్థలాల్లో అనధికారికంగా ప్రదర్శిస్తున్న రాజకీయ ప్రకటనలు ముఖ్యంగా గోడల మీద రాతలు అంటించిన పోస్టర్లు, నెలకొల్పిన హోర్డింగులు, బ్యానర్లు వంటివి 48 గంటల్లోగా తొలగించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ప్రయివేటు భవనాలపై అనధికారికంగా ఉన్న అన్ని రాజకీయ ప్రకటనలని 72 గంటల్లోగా తీసివేయాలని ఆదేశించింది. ప్రభుత్వ వాహనాలను ఏ రాజకీయ పార్టీ వినియోగించకుండా పూర్తి నిషేధం విధించాలని కోరింది. ఎన్నికల ప్రకటన వెంటనే అమల్లోకి వచ్చిన ఈ నియమావళి ప్రకారం ప్రభుత్వ విజయాలపై జారీ చేసిన ప్రకటనలని తొలగించేందుకు, ఆపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని - ముఖ్య ఎన్నికల అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

--**NSD**

**ప్రవర్తనా నియమావళి**

-ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియామవళి నిన్న సాయంత్రం నుంచే రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల పరిశీలకులను నియమించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో సభలు, సమావేశాలు, ర్యాలీలపై ఆంక్షలు మొదలయ్యాయి. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, రాజకీయేతరులు ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినా సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్వో నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు తక్షణమే తొలగించాలని అధికారులు ఆదేశించారు.

-DESK

రేవంత్ రెడ్డి

-రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది మీడియా కార్యక్రమంలో ఆయన  పాల్గొన్నారు. ఆరు గ్యారంటీల్లోని పదమూడు పథకాల్లో ఐదు పథకాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ఆయన అన్నారు. ధరణి సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. . వివిధ దశల్లో ఉన్న 29,384 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలను ఇచ్చినట్టు చెప్పారు.

--ఎస్.డి.పి

కిషన్  రెడ్డి

దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న కేంద్ర ప్రభుత్వ పాలనకు ప్రజలనుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ  రాష్ట్ర అధ్యక్షుడు కిషన్  రెడ్డి పేర్కొన్నారు. మోదీ పాలనపట్ల అభిమానంతోనే వేలాంది మంది ఇతరపార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ను కండువా కప్పి బీజేపీలోకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు ఆహ్వానించారు.

--ఎస్.డి.పి

రంజిత్ రెడ్డి

-బీఆర్ఎస్ పార్టీకి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత చంద్ర శేఖర్ రావు కు పంపించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేవెళ్ల ప్రజలకు సేవచేసే అవకాశాలు ఇచ్చిన కేసీఆర్, కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

--ఎస్.డి.పి

**అధికార యంత్రాంగం**

లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను ప్రకటించడంతో తెలంగాణలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమైంది. ఎన్నికల షెడ్యూల్  వెలువడిన వెంటనే రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు ఆయా జిల్లాల కలెక్టర్లు సూచనలు అందజేశారు. ఈ సమావేశాల్లో కలెక్టర్లు, జిల్లాల ఎస్పీలు, పోలీసు కమీషనర్లు, అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
-DESK

**PM NDA ANDHRA MEETING**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తారు. పల్నాడు జిల్లా చిలుకలూరిపేటలో జరిగే ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ సభలో ప్రధానమంత్రితో పాటు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొని త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల కోసం ప్రచారం నిర్వహిస్తారు. టీడీపీ, జనసేన, బీజెపీ కూటమిగా ఏర్పడి ఒకే వేదికమీద ఈ పార్టీల అధినేతలు ప్రసంగించడం పదేళ్ళ తర్వాత ఇదే తొలిసారి. ఎన్ డీ ఏ భాగస్వాములైన బీజేపీ, టీడీపీ, జనసేనల మధ్య లోక్ సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు ఇప్పటికే ఖరారైంది.

--**NSD**

**కరీంనగర్ జిల్లా**

-జగిత్యాల జిల్లాలో రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయ సంకల్ప సభ జరుగుతుందని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కరీంనగర్ లో పార్లమెంట్ ముఖ్య నేతల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ 12 సీట్లు తప్పక సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

--పిటిసి, కరీంనగర్

**కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి,**

-ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు.

--పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

రాజన్న సిరిసిల్ల జిల్లా

-కేంద్ర ఎన్నికల సంఘం పార్ల మెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసినందువల్ల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు.

- పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా

**అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తన నియమావళి – సిద్దిపేట**

-కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో సిద్దిపేట జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. నిన్న రాత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అదనపు డీసీపీ మల్లారెడ్డితో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.

--పీటీసీ, సిద్దిపేట

నిర్మల్

-ఎన్నికల సంఘం నిబంధనలను రాజకీయ పార్టీలు పాటించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో నిన్న సాయంత్రం కలెక్టరేట్ వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమావేశాలకు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

**- PTC, Nirmal**

**SANGAREDDY**

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని సంగారెడ్డి జిల్లా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. *ప్రచారానికి, సభలకు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి అని ఆమె చెప్పారు.*

--SANGAREDDY PTC

**Telangana-SSC ఎగ్జామ్స్**

-తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు రేపు ప్రారంభమవుతున్నాయి. ఈ పరీక్షలు వచ్చే నెల 2వ తేదీన ముగుస్తాయి. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి పరీక్షలు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 2676 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తారు. రాష్ట్రంలో 5 లక్షల 8 వేల 385 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. విద్యార్థికి ప్రశ్నపత్రమివ్వగానే ప్రతి పేజీపై విద్యార్థి తన హాల్‌టికెట్‌నంబర్‌ను రాయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రాలు తారుమారు కాకుండా ఉండటంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. విద్యార్థులు, సిబ్బంది పరీక్ష ముగిసే వరకు పరీక్ష కేంద్రాలను విడిచి బయటికెళ్లరాదని ఆదేశించారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను అనుమతిస్తారు. సెల్‌ఫోన్లు సహా ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్ష హాల్ లోకి అనుమతించరు. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడితే డిబార్

చేస్తారు. ఇందులో సిబ్బంది పాత్ర ఉంటే వారిపై 1997 సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలుంటాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు హెచ్చరించారు.

**-DESK**

**SSC-సంగారెడ్డి**

-సంగారెడ్డి జిల్లాలో రేపటి నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చెప్పారు. జిల్లాలో 121 పరీక్ష కేంద్రాల్లో 22, 069 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

**- SANGAREDDY PTC**

PRSI

-ఉత్తమ సమాజ నిర్మాణం జరగాలంటే మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇన్ చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. విజ్జులత అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఈరోజు నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీఆర్ ఎస్ ఐ మహిళా విభాగ కన్వీనర్ డా.కె.అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం శాఖ పూర్వ ఆచార్యులు పద్మజా షా, సీనియర్ జర్నలిస్టు సి.వనజ తదితరులు ప్రసంగించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన డా. ఉషా అయ్యర్, కొడుకుల శ్రీలక్ష్మి, స్వప్న నాగ వాయుపేగుల, బుద్ధవరపు అరుణ, ముక్తా కుమార్, పగడాల తేజస్విని తదితరులకుఈ సందర్భంగా సన్మానించారు. పీఆర్ ఎస్ ఐ జాతీయ సలహాదారు

బాబ్జీ,  హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు డా.ఎస్.రాము, ప్రధాన కార్యదర్శి యాదగిరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

-DESK

టెంపుల్

-యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి.7వ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ఉదయం జగన్మోహిని అలంకార సేవలో భక్తులకు నారసింహుడు దర్శనమిచ్చారు.

--స్ట్రింగర్